# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18, అక్టోబర్ 2024 16 పేజీలు




## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



2లో...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

# గోవిందా... గోవిందా

## బ్రహ్మాండ నాయకునికి భక్త నీరా'జనం'

- సిరిసిల్లలో వైభవంగా రథోత్సవం
- బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- పోలీసుల భారీ బందోబస్తు



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** గోవిందా... గోవిందా... అంటూ భక్తుల నామస్మరణల మధ్య శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధానమైన రథోత్సవం గురువారం జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో ఘనంగా జరిగింది. ఇక్కడ ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నెల 9 నుంచి మొదలైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 19న ముగియనున్నాయి. గురువారం తెల్లవారుజామున ఐదుగంటలకు హోమం నిర్వహించి ఆ తరువాత స్వామి వారిని రథంపై ప్రతిష్ఠించగా వేలాది మంది భక్తులు రాత్రి వరకు దర్శించుకున్నారు.

2 లో..



2 లో..

# జానపద కళలకు నిలయం తెలంగాణ

**కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంతం జానపద కళలకు, సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, ఆ కళల వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అదించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు.



# విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

**- విద్యుత్ ఎస్ఈ శాలియా నాయక్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త : పట్టణాల్లో, గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణకు సిబ్బంది చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలను అప్రమత్తం చేయడానికి ప్రతి విద్యుత్ ఉద్యోగి నిత్యం విస్తృత ప్రచారం కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు.

2 లో..



# గోవిందా... గోవిందా

మొదటి పేజి తరువాయి...





ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి రథాన్ని లాగుతూ రథోత్సవాన్ని ప్రారంబించారు. స్వామి దివ్య ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆయన వేడుకున్నారు. అనంతరం రాత్రి 8 గంటల వరకు రథముపై శ్రీ స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. చిన్న పెద్ద తేడా లేకుండ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి స్వామి వారి దర్శనం కోసం ప్రజలు తరలివచ్చారు. పొరుగు జిల్లాలైన కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట,కామారెడ్డి జిల్లాల నుంచి కూడ భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండ పోలీసులు, ఆలయ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మూడు వైపుల నుంచి ఎక్కి దిగడానికి ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ పోలీసులు బారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధానమైన రథోత్సవం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ఆలయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అద్యక్షులు ఉప్పుల విఠల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీన్ పాల్గొన్నారు.





# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి...



మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండాల్సిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిలా ్ల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు ప్రకాష్, సునీత, పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, బిసి సంఘాల నాయకులు తదితరులున్నారు.

## సి అండ్ డి యం ఏ కు మున్సిపల్ కమీషనర్ సరెండర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యను కలెక్టర్ సత్య ప్రసాద్ తెలంగాణ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు గురువారం సరెండర్ చేశారు.జగిత్యాల మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మున్సిపాలిటీలో పరిపాలనకు సహకరించడం లేదని,తనకు అప్పగించ పనుల్లో కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడని సి అండ్ డి యం ఏ కు రాసిన లేఖలో జిల్లా కలెక్టర్ వివరించారు.అంతే కాకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సహకరించకుండా పరిపాలనకు చాలా అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని సి అండ్ డి యం ఏ కు సరెండర్ చేశారు.

## అడవి సంపదను అక్రమ మార్గంలో రవాణా



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం రూరల్ అంతర్గామ తాటిపెల్లి అంబారిపేట గ్రామాలలో అర్ధరాత్రి వేళలో గుర్తు తెలియని దుండగులు టేకు చెట్టును నరికి అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు ఇతర ఫారెస్ట్ అధికారులు గురువారం రోజున ఆయా గ్రామాలలో టేకు చెట్లు ఉన్న గుట్టకు వెళ్లే మార్గంలో ట్రాక్టర్లు జెసిబిలు వెళ్లకుండా కందకం తోడించి అక్రమ కలప రవాణాన్ని జరగకుండా అడ్డుకట్ట వేశారు.ఇకనైనా అక్రమ కలప రవాణా నివారణ జరుగుతుందో లేదో వేచి చూడాలి.

## వానరానికి అంత్యక్రియలు చేసిన కార్యదర్శి

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం రూరల్ గ్రామం ధరూర్‌లో మృతి చెందిన వానరానికి అంత్య క్రియలను నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి అజయ్ తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ వంశీ ఎలక్ట్రిషన్ బషీర్ సిబ్బంది నడిపి గంగారాం,పెద్ద గంగారాం,సంజీవ్,పోచయ్య,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# జానపద కళలకు నిలయం తెలంగాణ





మొదటి పేజి తరువాయి...

గురువారం స్థానిక ఫిలిమ్ భవన్‌లో జిల్లా విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్-2024కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ, బోనాలు, మొదలైన పండుగలు జానపదుల జీవన విధానంతో ముడిపడి చిరకాలం నుంచి కొనసాగుతున్నాయని, అవి విలువలతో కూడిన సంస్కృతిని బోధిస్తాయని వివరించారు. ఇక్కడి జానపద కళలన్నీ ఈ నేలను సుపంపన్నం చేస్తాయనిచ, తెలంగదణ జాతి వారసత్వాన్ని తెలిపే విధంగా ఉంచాయని ప్రశంసించారు. బాల్యం చాలా విలువైనదని పిల్లలు తమ సృజనాత్మకతను, కళలను పదర్శించడాఇకి బాల్యమే అనువైనదన్నారు. వయసు పెరిగిన తర్వాత బాధ్యతలు, హోదాలు పెరగడంవల్ల ఇటాంటి అనందాన్ని పొందలేమన్నారు. కాబట్టి ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి సిహెచ్‌విస్ జనార్ధన్ రావు మాట్లాడుతూ పిల్లల్లోని సృజనాత్మక నైపుణ్యాలను, కళలను వెలికితీయడానికి పాఠశాల విద్యాశాఖ తరుపున ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, మొదట మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామని, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని వల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరాయల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, న్యాయ నిర్ణయితలు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, కొత్తకొండ సత్యనారాయణ, కేబి శర్మ, స్తంభంకాడి గంగాధర్, శ్రీధర్, ఖాజా మంజూర్ అలీ, మురలీకృష్ణ, రాధాకృష్ణ, తదితరుల పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయికి విజేతల ఎంపిక...** ఈ సందర్భంగా కళా ఉత్సవ్-2024లో జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సిహెచ్‌విఎస్ జనార్ధన్ రావు ప్రకటించారు.గాత్రం సంగీతంలో కే.అశ్విని, నృత్యంలో సిహెచ్ నక్షత్ర బృందం, థియేటర్ ఆర్ట్స్‌లో కె.సహస్ర, దృశ్యకళలు జి. ధరణి, సంప్రదాయ కథలు చెప్పడంలో బి.హర్షశ్రీ, వాద్య సంగీతంలో ప్రమీణ్ నాయక్ జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని వీరిని రాష్ట్రస్థాయికి పంపంపనున్నట్లు తెలియజేశారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

మొదటి పేజి తరువాయి...

మెట్‌పల్లి డివిజన్ స్థాయి విద్యుత్ సమీక్ష సమావేశం గురువారం పట్టణంలోని డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేయగా.. ఎస్ఈ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాను 'జీరో యాక్సిడెంట్' జిల్లాగా నిలబెట్టడానికి క్షేత్రస్థాయిలో విద్యుత్ నెట్‌వర్క్‌ను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇంజనీర్లు స్థానికంగా ఉన్న కళాశాలలు, పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను ప్రత్యక్షంగా కలిసి గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదాల గురించి వివరించి, మళ్లీ అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి ఇళ్ళల్లో, ఉర్లల్లో తమ తల్లిదండ్రులకు అవగాహణ కల్పించుటకు కృషి చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్ ధరించి, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలన్నారు. తను పని చేయావల్సిన ఫీడర్‌పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని, రెండు ఫీడర్ల క్రాసింగ్‌లు దృష్టిలో పెట్టుకోవాలి. తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలన్నారు. రైతులు వ్యవసాయ పంపు సెట్‌లకు ఫైబర్ బాక్స్‌లు అమర్చుకోవాలని, ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెము కొరకు జీఐ వైరు వాడవద్దని, తడిబట్టలకు ఇన్సులేషన్ పాడైపోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని అన్నారు. ఎవరైనా షాక్ గురైతే రక్షించాలన్న ఆత్రుతతో తాకరాదని, ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలన్నారు. మనుష్యులు, మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని విద్యుత్ పట్ల అప్రమత్తత అవసరం అని ఉద్బోధించారు. డీఈ తిరుపతి, ఏడీఈలు మనోహర్, శ్రీనవాసరావ, అంజన్‌రావు, రఘుపతి, ఏఈలు, ఏఏఓలు, సంబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వానికి పిలిచి మర్డర్

- హత్య కేసులో నిందితుల అరెస్ట్
- డీఎస్పీ ఉమామహేశ్వరరావు

-అదుపులో 5గురు నిందితులు, పరారీలో ఒకరు

కోరుట్ల, ప్రభాతవార్త



ఇద్దరి యువకుల మధ్య ఉన్న గొడవను రాజీ చేయడానికి మధ్యవర్తిత్వానికి పిలిచిన వ్యక్తి మరో వ్యక్తిని మర్డర్ చేసిన ఘటన ఈ నెల 13న అర్ధరాత్రి జరిగింది. ఇట్టి హత్య కేసులో స్థానిక పోలీసు స్టేషన్ లో డీఎస్పీ ఉమామహేశ్వరరావు నిందితులను అరెస్ట్ చూపారు. ఆయన వివరాల ప్రకారం పట్టణంలోని ప్రకాశంరోడ్ కు చెందిన పంబాల మధు, ఇప్పకాయల నరేష్ లతో మృతుడు బోయిని సాగర్ ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య జరుగుతున్న గొడవలను రాజీ చేయడానికి గుద్దేటి వెంకటేష్ అనే వ్యక్తి ప్రయత్నాలు చేశారు. దీనికి సాగర్ ఒప్పుకోకపోవడం, ఎప్పటికైనా మధు, నరేష్ లను చంపుతానని బెదిరించాడు. ఈ క్రమంలో సాగర్ ఈ నెల 14న రాత్రి 10గంటల సమయంలో తన అనుచరులతో కలిసి ప్రకాశంరోడ్ లోని పంబాల నాగరాజు ఇంటికి వెళ్లి అతనితో గొడవపడి నానా హంగామా సృష్టించాడు. విషయం తెలిసిన గుద్దేటి వెంకటేష్, విజయ్, ఇప్పకాయల రాకేష్, నాగరాజు ఇంటికి వెళ్లి అక్కడ నాగరాజుతో గొడవ పడుతున్న సాగర్ ను ఇంటి నుండి బయటకు తీసుకువచ్చి చౌరస్తా వద్ద నెట్టివేయగా సాగర్ కిందపడిపోయాడు. ఇదే అదునుగా భావించిన వెంకటేష్ తన వద్ద గల కత్తితో సాగర్ గొంతు కోసి హతమార్చాడు. నిందితులు సంఘటన స్థలం నుండి పారిపోగా జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు పర్యవేక్షణలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది ఎల్లయ్య, పురుషోత్తం, విజయ్, సత్తయ్యలు నిందితులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా కోరుట్ల శివారులోని గుద్దేటి వెంకటేష్ యొక్క నాగులమ్మ బ్రిక్స్ ఫ్యాక్టరీలో నిందితులు ఉన్నారన్న సమాచారంతో అక్కడికి వెళ్లి 5గురు నిందితులను పట్టుకున్నారన్నారు. సాగర్ ను చంపడానికి ఉపయోగించిన కత్తి, రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీన పర్చుకున్నట్లు వివరించారు. ఏ-2 నిందితుడు పంబాల నాగరాజు పరారీలో ఉండగా అతని త్వరలో పట్టుకుంటామని, ఈ కేసు విచారణలో ఇంకెవరైనా నిందితుల ప్రమేయం ఉంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసుల అరెస్ట్ చేసిన వారిలో ఏ-1 గుద్దేటి వెంకటేష్, ఏ-3 గుద్దేటి విజయ్, ఏ-4 ఇప్పకాయల రాకేష్, ఏ-5 పంబాల మధు, ఏ-6 ఇప్పకాయల నరేష్ లుండగా, నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బందిని జిల్లాఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ ఉమామహేశ్వర్ రావులు అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### మరణంలోనూ వీడని బంధం

-భర్త మరణాన్ని జీర్ణించుకోలేక భార్య మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తోడూ నీడై నిలిచిన భర్త వేద మంత్రాల సాక్షిగా అన్ని వేళలా తోడునీడగా ఒకరికి ఒకరు ఉంటామని వివాహ సమయంలో చేసిన ప్రతిజ్ఞ వృద్ధ దంపతుల విషయంలో అక్షర సత్యమైంది. తోడు నీడై నిలిచిన భర్త బుధవారం సాయంత్రం మృతి చెందాడు. అయితే ఆయన మరణాన్ని తట్టుకోలేక భార్య సైతం గురువారం ఉదయం తనువు చాలించింది. ఈ విషాదకర ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన మచ్చ నర్సయ్య(80), రాజమ్మ(70)లు వారికి ముగ్గురు కుమారులు. వారు వ్యాపారాల నిమిత్తం జగిత్యాలలో నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు సుదర్శన్ గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో జగిత్యాలలో చనిపోయాడు. నర్సయ్య, రాజమ్మలు గ్రామంలో ఉంటున్నారు. వయస్సు మీద పడడంతో బుధవారం సాయంత్రం నర్సయ్య చనిపోయాడు. సంఘ సభ్యులు, గ్రామస్తులు గురువారం ఉదయం దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేస్తుండగా భర్త మరణాన్ని జీర్ణించుకోలేని రాజమ్మ అక్కడికక్కడే కూలబడి చనిపోయింది. భార్య, భర్తలు 12 గంటల వ్యవధిలో మృతి చెందడంతో కుటుంబంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### ఇద్దరు నేరస్తులకు ఏడాదిన్నర జైలు శిక్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కర్రలతో దాడి చేసిన ఇద్దరు నేరస్తులకు ఏడాదిన్నర జైలు శిక్షతోపాటు 500 రూపాయల జరిమానాను సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి దుర్గం గణేష్ విధించారు. వివరాల్లోకి వెళ్తే... కాంపల్లి శ్రీహిత కాంపౌండ్ వాల్ లో కల్వల వినీష్, కల్వల లక్ష్మయ్యలు నేరస్తులు. టపాసులు కాలుస్తూ కాంపౌండ్ లో వేయగా, అడిగినందుకు నేరస్తులు కర్రలతో ఫిర్యాదిపై దాడి చేయగా, తలకు గాయం కాగా, అప్పటి ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేయగా, సరైన సమయంలో సాక్షులను ప్రవేశ పెట్టగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ విచారణ చేపట్టి సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా న్యాయమూర్తి శిక్ష విధించారు.

# దొంగిలించిన ట్రాక్టర్ పట్టివేత

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రోజున ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం చీమలపేట గ్రామానికి చెందిన ఏముండ్ల అనిల్ 35 సంవత్సరాలు గత ఐదు నెలల క్రితం జాన్డీర్ ట్రాక్టర్ ఏపీ 15 టిసి 0047 నెంబర్, కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని జూలపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కథనం ప్రకారం బీరయ్య పట్నాల ఉత్సవాలు నిర్వహించగా దొంగిలించిన ట్రాక్టర్ ను గత ఐదు నెలల నుండి సీసీలను తనిఖీ చేస్తూ, చుట్టూ పక్కల పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీ చేస్తున్న క్రమంలో బుధవారం ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలో తనిఖీలు నిర్వహించగా నిందితులు పట్టు పడ్డట్లు పోలీసులు తెలిపారు. నిందితులు చొప్పదండి మండలం చాకుంటకు గ్రామానికి చెందిన జాతర గొండ అశోక్, శేఖర్ లు కలిసి, చీమలపేట గ్రామానికి చెందిన బంధువుల ఇంటికి ఉత్సవాలలో పాల్గొని ట్రాక్టర్ని దొంగలించారని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఇంచార్జ్ ఎస్సై వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గుర్రం మల్లారెడ్డి మృతి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ గుర్రం మల్లారెడ్డి 38 గురువారం ముద్దుంపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ సంస్థలో విధులు ముగించుకొని స్వగ్రామము లాలపల్లెకు వస్తుండగా ముద్దంపూర్ వద్ద కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రతి ఒక్కరితో ఆప్యాయతతో మెదిలే మల్లారెడ్డి మృతి చెందడంతో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి భార్య మృతదేహంపై పడి రోధించడంతో పలువురు కంటతడి పెట్టారు

### వీసా పేరిట మోసం చేసిన వ్యక్తి అరెస్టు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కోరేం గ్రామానికి చెందిన ముదాం వెంకటేష్ విదేశాల ఉద్యోగాలు ప్రయత్నాలు ఉండగా జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంకి చెందిన కళ్యాణ్ రమేష్ అలియాస్ దండుగుల కళ్యాణ్ వర్క్ వీసా పై గల్ఫ్ దేశానికి పంపిస్తానని రూ. 75000 తీసుకోని అతని మోసం చేసి టూరిస్ట్ వీసాపై వెంకటేష్ ని గల్ఫ్ కి పంపించాడు. మోసపోయిన వెంకటేష్ ఇండియా కి తిరిగి వచ్చి కళ్యాణ్ పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశాడు. గురువారం నిందితున్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి పంపించారు. కాగా మరికొంత మంది దగ్గర డబ్బులు తీసుకోని మోసం చేశాడని, అతని బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

### పిడుగు పాటుతో గేదె మృతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో పిడుగు పాటుకు సూడి గేదె మృతి చెందింది. రైతు మిడిదొడ్డి రవి తన వ్యవసాయ పొలంలో బుధవారం రోజున రోజు వారి మాదిరిగానే తనకున్న రెండు గేదెలను కట్టివేశాడు. గురువారం ఉదయం పాలు పితికేందుకు వెళ్లి చూసే సరికి సూడి గేదె మృతి చెంది ఉందని తెలిపారు. గురువారం వేకువజామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురియడంతో సూడి గేదెపై పిడుగు పడి మృతి చెందిందని, గేదె మృతి చెందడంతో ఆర్థికంగా సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలనికోరారు.

### ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు చేసిన సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం.... బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో రాగి అంజయ్య(36) తండ్రి పోచయ్య కులం (ఎస్సి మాదిగ) ను ఈనెల 12 వ తేదిన దుర్గామాత ఊరేగింపు చేసి చీరలు వేలం వేస్తుండగా గడ్డమీద ప్రసాద్, నాగుల పరశురాములు, ముదం సాయి, మంద అనిల్ లు కులం పేరుతో దూషించి చేతులతో నెట్టేసి భవాని మాలను తెంపారు. కాగా వారిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసి ఏసిపి గురువారం సాక్షులను విచారించారు.

### గంగారంలో షోయబుల్లాఖాన్ జయంతి

గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

గంగారం మండల కేంద్రంలో అక్షర యోధుడు షోయబుల్లాఖాన్ 104వ జయంతిని టియుడబ్ల్యుజె(ఐజెయు) మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈమేరకు ఆరోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. కలం పోరులో అమరుడైన షోయాబుల్లాఖాన్ పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువల కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడని ఈ సందర్భంగా కొనియాడారు.

### విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు ఏఈ బండి సమ్మయ్య విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ధర్మపురిలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నందు శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ వినియోగదారులు పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ ఎ.రాజిరెడ్డి తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్న ఎండపల్లి మండల ప్రజలు పరిష్కార వేదిక ద్వారా పరిష్కరించుకోగలరని ఆయన కోరారు.


**టెండర్ నోటీస్**

తేది:18-10-2024

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల క్యాంటీన్ లీజ్ దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ లోని క్యాంటీన్ను లీజ్ పద్ధతిలో నిర్వహించుటకు దరఖాస్తులు తేది: 18-10-2024 నుండి తేదీ 21-10-2024 వరకు పని వేళలలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తు దారులందరికీ తేదీ 22-10-2024 రోజున ఉదయము 11-00 గంటలకు వేలంపాట కళాశాలలో నిర్వహించబడును.

ప్రిన్సిపాల్
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
కరీంనగర్, తెలంగాణ.

# రామాయణాన్ని ప్రపంచానికి వరంగా అందించిన మహర్షి వాల్మీకి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



మహర్షి వాల్మీకి తన కవిత్వం ద్వారా సామరస్యం, ప్రేమ, త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్యాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన ఆది కవి మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. రామ కావ్యం వెలుగులో మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతంరెడ్డి, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎవో హన్మంతరావు, ఆర్డీవో మధుసూదన్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## వాలీబాల్ టోర్నమెంట్ విజేత కోరుట్ల టీం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పోలీసులు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబర్ 21ను పురస్కరించుకొని కోరుట్ల పోలీసు శాఖ సీఐ సురేష్ బాబు సౌజన్యంలో కోరుట్ల వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో కోరుట్ల టీం ప్రథమ బహుమతి, ఊట్‌పల్లి టీం ద్వితీయ బహుమతి సాధించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎంబే.బారీ, వెంటక్‌రెడ్డి గంగాధర్, లక్ష్మీనారాయణ, ఆమెర్‌లు తెలిపారు. ఇట్టి విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ. 8వేలను డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ సురేష్‌బాబులు అందజేశారు.

## ధర్మపురి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం అక్టోబర్ 21ను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ధర్మపురి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం రోజున వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్‌లు తెలిపారు. ధర్మపురి పోలీస్ సర్కిల్ పరిధిలోని గొల్లపల్లి, వెల్గటూర్, బుగ్గారం, ధర్మపురి మండలాల వాలీబాల్ టోర్నమెంట్ గొల్లపల్లి జెడ్పి హైస్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ధర్మపురి సర్కిల్ పరిధిలోని వాలీబాల్ క్రీడాకారులందరూ శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు గొల్లపల్లి మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణలో రిపోర్ట్ చేయాలని ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి గొల్లపల్లి ఎస్సై సతీష్ తెలిపారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మి నారాయణ, వాల్వీకి మహర్షి జయంతి సంద౯ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాటాడుతూ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని వాల్మీకి రచించారని తెలిపారు. రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్(అడ్మిన్), శ్రీధర్ రెడ్డి(సంక్షేమం)తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదికి ఆత్మీయ సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు నూతనంగా ఎంపికైన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గోనె రాజేష్‌ఖన్నాను అలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా శాలువ, శిరోధారణలతో సత్కరించారు. అలయన్స్ క్లబ్ సభ్యులైన గోనె రాజేష్‌ఖన్నా ఏజీపీగా గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా క్లబ్ ప్రతినిధులు అభినందనలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోనె శ్రీహరి, సెక్రటరీ కటుకం మల్లికార్జున్, ట్రెజరర్ క్యాతం ప్రసాద్, ఇంటర్నేషనల్ అడ్వైజర్ కటుకం రాజేంద్రప్రసాద్, జిల్లా గవర్నర్ కటుకం సురేందర్, జిల్లా క్యాబినేట్ సెక్రటరీ పాటిల్ ధరందీప్, క్లబ్ ప్రతినిధులు బెల్లాల ఎల్లారెడ్డి, కటుకం రాజశేఖర్, సురేఖ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మీరు నడవండి మీతోట వారిని నడిపించండి

**- వ్యాయామంతో ఆరోగ్యం**

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో వాకర్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషన్ ప్రతినిధులు బుర్ర జగదీశ్వర్‌గౌడ్, అన్నమనేని సుధాకర్‌రావు, రవీందర్, రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరు ఆరోగ్యమైన జీవితానికి వ్యాయామం ఎంతో అవసరమని, మీరు నడవండి, మీతోటివారిని నడిపంచండి అని ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని అందరు ఆరోగ్యంగా ఉండాలని అందులో మనముండాలి, వాకింగ్, యోగా, జిమ్, స్మిమ్మింగ్, సైక్లింగ్ చేయడం వలన శారీరక దృఢత్వంతో పాటు, స్నేహభావం మానసిక ఉల్లాసంగా ఉంటుందన్నారు. ప్రతిరోజు గంటపాటు వ్యాయమం చేస్తే ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. మానకొండూర్ సీఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అందజేసిన టీ షర్ట్స్‌ను వాకర్స్‌కు అందజేశారు. కానిస్టేబుల్ శేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెంచాలా కిషన్‌రావు, అశోక్, నందగిరి రమేష్‌కుమార్, ఎలుకపల్లి సుధాకర్, గసిగంటి సంపత్, బొల్లం రామస్వామి, రోడ్డ అంజయ్య, దండుగుల లక్ష్మణ్, మురళి, ఆంజనేయులు, తిరుపతి, రబ్బాని, గసిగంటి తిరుపతి, మధుసూదన్‌రెడ్డి, వేల్పుల నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కుటుంబసభ్యులను పరామర్శించిన బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కార్పొరేటర్ ఎడ్ల అశోక్ తండ్రి ఎడ్ల రంగస్వామి పటేల్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించిన బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు. వీరితో పాటు మానకొండూర్ మండల మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, ఇతర నయకులు, తదితరులు ఉన్నారు.

# కోరుట్ల వార్త

## 9వ నేషనల్ లెవల్ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో కేపీఎస్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



9వ నేషనల్ లెవల్ బేస్‌బాల్ అసోసియేషన్ చాంఫియన్ షిప్‌లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. కేపీఎస్ విద్యార్థులు హర్యానాలో రాష్ట్రంలో అక్టోబర్ 11వ తేది నుండి 13వ తేది వరకు నిర్వహించిన 9వ నేషనల్ లెవల్ సాఫ్ట్ బేస్‌బాల్ చాంఫియన్ షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించారు. తమ ప్రతిభను, పట్టుదలను ప్రదర్శించి, ఈ చాంఫియన్‌షిప్‌లో 3వ స్థానం సాధించారు. విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా కాంస్య పతకాలు, సర్టిఫికేట్లు అందుకున్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను కేపీఎస్ కరస్పాండెంట్, ప్రిని ్సపాల్ గుజ్జేటి వెంకటేష్, పీఈటీ శంకర్, వనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం

రాయికల్, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమె ్మల్సీ ్స జీవన్‌రెడ్డి ఇటిక్యాల గ్రామానికి అనేక అభివృద్ధి పనులు చేశారని, అందులో ఎస్సీ ్స కాలనీ నుండి వడ్డెర కాలనీ వరకు సీసీ రోడ్లు నిర్మించారని, వడ్డెర కాలనీ నుండి ప్రభుత్వ కాలేజీ రోడ్డు నిర్మాణానికి రూ. కోటి 64లక్షలు మంజూరీ ఇప్పించారని, ఆదర్శ మోడల్ స్కూల్ పిల్లల అవస్థలను గమనించి ఫిబ్రవరిలోనే ప్రతిపాదనలు పంపి, ప్రభుత్వంతో రూ. 64లక్షల రూపాయలు మంజూరు తీసువచ్చినందున పాలాభిషేకం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక గురువు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులను గురువారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇచ్చార్జి వెలిచాలి రాజేందర్ రావు అందుకున్నారు. హైదరాబాద్‌కు వచ్చిన స్వామీజీని రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ దత్తుని కృపతో ప్రపంచవ్యాప్తంగా హిందూ సంప్రదాయ విలువలను కాపాడేందుకు సచ్చిదానంద స్వామి ప్రత్యేకంగా కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకోవడం ఎంతో అనుభూతి కలిగించిందని తెలిపారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
మహనీయుల జీవిత చరిత్రలను తెలుసు కోవడం ద్వారా స్ఫూర్తిని పొంది,వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్, నారాయణ,సత్యనారాయణ,దేవేందర్‌రావు,ఉప్పుగళ్ల మురళీధర్, వై.వేణుగోపాల్‌రావు, బి.రాజేశ్వర్, కండ్లే గంగాధర్,దుబ్బేష్,పబ్బా శివానందం, విజయ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ప్రధాన రహదారిలో అనంతారం బ్రిడ్జి వంతెనపై మరమ్మత్తుల పనులు ప్రారంభం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :
జగిత్యాల మండలం రూరల్ గ్రామం అనంతారం వంతెన ఇటీవల ఆగస్టు నెలలో భారీ వర్షాలు మూలాన వంతెన మార్గం దెబ్బతినడంతో తాత్కాలికంగా గత ఏడాది పోసిన మట్టి కొట్టుకపోవడంతో గత ఏడాది పోసిన మట్టి కొట్టుకపోవడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వంతెన పనులను గురువారం రోజున తాత్కాలిక మరమ్మత్తులు ప్రారంభించారు.తాత్కాలిక మరమ్మత్తులు ఎన్ని రోజులు రవాణాకు అనుకూలంగా వంతెన మార్గం ఉంటుందో వేచి చూడాలి.వంతెన మార్గం ఉంటుందో వేచి చూడాలి.వంతెన మరమ్మత్తుల మూలాన వంతెన రహదారి మూసివేయడంతో జగిత్యాల నుండి ధర్మపురి వెళ్లే ప్రయాణికులు తిప్పన్నపేట పెంబట్ల గుల్లపేటల మీదుగా వెళ్లాలని అధికారులు సూచించారు.



# పొలాసలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :



పశువైద్య పశు సంవర్థక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు జరిగే ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభమైంది.ఈ మేరకు పశువైద్య ఉపకేంద్రం జగిత్యాల మండలం పొలాస గ్రామంలో గురువారం 29 తెల్ల జాతి పశువులకు 275 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ హాజరయ్యారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మ జీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరం నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారడం మేత మేయలేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్లెడ ఇంచార్జీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్,బి.రాజేష్,లైవ్‌స్టాక్ అసిస్టెంట్ గంగాధర్,ఆఫీస్ సబార్డినేట్స్ వనిత,వెంకటమ్మ, రాజు,గంగయ్య,రాములు,మంద అధ్యక్షులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్సైకు ఘన నివాళి అర్పించిన మాజీ మంత్రులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం అంతర్గాంలో రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్సై ఎల్లయ్య అనారోగ్య కారణాల వల్ల స్వర్గస్తులైనారు.మాజీమంత్రులు జి.రాజేశంగౌడ్,సుద్దాల దేవయ్య ఘన నివాళి అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది.వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.వారు ఎక్సైజ్ ఎస్సైగా ఎన్నో సేవలందించారని మాజీమంత్రి గుర్తు చేయడం జరిగింది.వారితో పాటు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,రాష్ట్ర హిందూ వాహిని ప్రధాన కార్యదర్శి మానాల కిషన్,ఎల్లాల రాజిరెడ్డి,బిఆర్‌ఎస్ నాయకులు గొడిసెల శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్,బోనగిరి నారాయణ,ఎలూరి శ్రీనివాస్,గొల్లపల్లి ధర్మయ్యగౌడ్,గౌడ సంఘం సెక్రెటరీ జగిరి శ్రీనివాస్‌గౌడ్,తదితర నాయకులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన ఇంచార్జీ కమీషనర్ చిరంజీవి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి నూతనంగా కమీషనర్‌గా బాధ్య తలు స్వీకరించిన బి.చిరంజీవి మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## గాయత్రి జ్ఞాన మందిరంలో మృత్యుంజయ హోమం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :
జగిత్యాల మండలం రూరల్ గ్రామంలో ఆశ్వయుజ పౌర్ణమి కోజాగర పౌర్ణమి పురస్కరించుకొని ఈ సందర్భంగా జగిత్యాల అఖిల విశ్వ గాయత్రి పరివార్ స్థానిక రాజేశం గుట్ట వద్ద గల గాయత్రి జ్ఞాన మందిర్‌లో భక్తులచే గాయత్రి యజ్ఞం మృత్యుంజయ హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ గాయత్రి పరివార్ సభ్యులు తాళ్ల లక్ష్మిరాజం విచ్చేసి గాయత్రి యజ్ఞ యొక్క జ్ఞానం/విజ్ఞానం/లఘు గాయత్రి యజ్ఞం విశిష్టత గూర్చి వివరించడం జరిగింది.



# జగిత్యాల వార్త

## భీమ్‌రాజ్‌పల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని వాల్మీకి సంఘం నేతలు బొమ్మెన వెంకటేశం,కంది వెంకటేశం అన్నారు.గురువారం భీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.వాల్మీకి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషులు బోధనల ద్వారా మహర్షిగా మారి అద్బుతమైన రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ,పాత్రికేయులు,శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన కుమార్,నాయకులు కంది స్వామి,సింగారపు దొంగయ్య,సత్తయ్య,రేవెళ్ల లింగయ్య,నదైన రవి,తక్కల భూమయ్య,తక్కల లచ్చయ్య,అల్లాటి నర్సయ్య,సామల జనార్ధన్,బొమ్మ నరేంధర్,తక్కల అశోక్,శేఖర్,గజేంద్ర,తోగిటి గంగాచారి,రేవెళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి ఆర్థికసాయం అందజేత

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన పొన్నమల్ల అమ్మక్క గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన తుంగూర్ గల్ఫ్ సేవ సమితి మిత్రులు స్పందించి బాధితురాలికి సహాయ పడాలనే ఉద్దేశంతో తమ వంతుగా కొంత మొత్తం 6 వేలు,వారితో పాటు తుంగూర్ యువసేన సభ్యులు 5 వేలు సేకరించి ఆరోగ్య నిమిత్తం తక్షణ సహాయంగా అందజేశారు.ఎక్కడో దూర దేశాలలో ఉంటూ తన అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని గొప్ప మనస్సుతో సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన గల్ఫ్ సేవ సమితి సభ్యులు అమ్మక్క కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎండపల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున రామాయణం రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ హిందూ మతం యొక్క అత్యంత ముఖ్యమైన ఇతిహాసాలలో ఒకటైన రామాయణాన్ని రచించిన ప్రభావంతమైన హిందూ పండితుడు మహర్షి జన్మదినాన్ని స్మరించుకునే హిందూ తమపరమైన పండుగ అని అన్నారు.భారతదేశానికి శ్రీరాముడు ఆదర్శప్రాయుడని అలాంటి రాముని చరిత్రను రామయణాన్ని రచించిన వాల్మీకి ఎంతో గొప్ప వాడని తెలిపారు.ఆయనకు ఆది కవి బిరుదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నగేష్,తిరుపతి,రాజేందర్, రవి,తిరుపతి,సుధీర్,శ్రీనివాస్,స్వామి,చందు,సాయి,పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

ఎలిగేడు,ప్రభాతవార్త :

ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఏ కేసులకు ఎలాంటి శిక్షలు పడతామో ముందే తెలిస్తే నేరాల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురవారం ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ మారుమూల ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో న్యాయ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందా అన్నారు. నేరాలు తగ్గించడంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతమైన పౌరులు గ్రామాల్లో చర్చించుకోవాలని సూచించారు. మధ్యము త్రాగి వాహనాలు నడిపితే సంఘవి ద్రోహు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోంటామన్నారు. తక్షణ సహాయం కోసం లేఖల ద్వారా మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే తక్షణ న్యాయం చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు బీమా సౌకర్యాం తీసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్,ఏజిపి లక్ష్మీరాజం లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, న్యాయవాదులు బాలకిషన్ ప్రసాద్, తిరుపతిరెడ్డి, ఉడ్నాల రవీందర్,జూలపల్లి ఎస్సై వేణుగోపాల్, విటి కిరణ్,కార్యదర్శి అంజలిలతో పాటు న్యాయవాదులు ప్రజలు పాల్గొన్నారు.

## కొండస్వామి ఆలయంలో తహశీల్దార్ ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ గ్రామ కొండస్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా మెట్‌పల్లి తహశీల్దార్ శ్రీనివాస్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయంలో అన్నదానం, ప్రత్యేక పూజలు గ్రామస్థుల ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ఉమేష్ లను ఆలయ సభ్యులు శాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల జగన్, ముదాం నర్సింలు, డాకూరి వెంకటేష్, పల్లికొండ గంగనర్సయ్య, కొండస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు లక్మ శ్రీనివాస్, పావు రాజేందర్, కొరిపెల్లి రాజం, టప్ప శ్రీనివాస్, నేరేళ్ళ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రామాయణం రాసిన వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎలిగేడు మండల కేంద్రంలోని బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్ ఆర్ఐ జయశ్రీ,ఆఫీస్ సిబ్బంది లతో బోయ వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ముతుకుల మల్లేశంతో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాలిక చదువు ప్రతి ఇంటికి వెలుగు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో గురువారం రోజున జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ బాలికల దినత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళ సాధికారత కేంద్రం,చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ,చైల్డ్ లైన్ కేస్ వర్కర్ బి.మమత మాట్లాడుతూ ఉన్నత విద్య,బాలల హక్కులు,చట్టాలపై పరిసరాల పరిశుభ్రత,పౌష్టిక ఆహారం,మెన్స్ట్రువల్ హైజీన్,టోల్ ఫ్రీ నంబర్స్ పిఓసిఎస్ఓ చట్టం,బాల్య వివాహాల నిర్మూలన,స్కాలర్షిప్,సేవలు,సఖి సేవలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రరమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రమేష్,అధ్యాపకులు మొండయ్య,లక్ష్మీపతి, శ్రీకళ,వీణ,షాహిన్,అంగన్వాడీ టీచర్ పి.సరళ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సాహిత్య

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోడూరు ఓం ప్రకాష్ కూతురు కోడూరి సాహిత్య 2024- 25 కళా ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పెయింటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్,డీఈవో మాధవి,ఏఎంఓ షేక్ చేతుల మీదుగా మెమొంటో అందించి సత్కరించారు. జడ్‌పిహెచ్ఎస్ ఎలిగేడు పాఠశాల విద్యార్థిని సాహిత్య,రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్‌రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,గ్రామస్థులు సాహిత్యను అభినందించారు.

## నేడు గంగిపల్లికి రానున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో మానకొండూర్ విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ముఖ్య అతిథులుగా రానున్నారని మానకొండూర్ సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి గురువారం తెలిపారు. రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## అటెండర్‌ను సన్మానించిన డిగ్రీ కళాశాల సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



సాధారణ బదిలీలలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జగిత్యాల పట్టణంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ అయిన అటెండర్ భూలక్ష్మిని మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో బుధవారం శాలువతో కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కారం చేశారు. ఈ సందర్భంగా అటెండర్ భూలక్ష్మి చేసిన సేవలను కొనియాడారు. కళాశాలలో పని చేసిన సమయంలో కళాశాల సిబ్బంది ఏమైనా పొరపాట్లు చేస్తే, పెద్ద మనుసుతో క్షమించాలని పలువురు వక్తలు కోరారు. మెట్‌పల్లి డిగ్రీ కళాశాల సిబ్బందిని జీవితంలో ఎన్నటికీ మరిచిపోనని, వారు మంచి సౌమ్యులని అటెండర్ భూలక్ష్మీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకయ్య, సీనియర్ లెక్చరర్‌లు తోటి దేవన్న, బిల్ల రాజేందర్, మనోజ్‌కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్యలతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మీనారాయణ, బాబు, లింగం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన పుల్ల రాజు అనారోగ్యంతో, జుంగుల గంగాధర్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి కిందపడి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను బత్తిని నవీన్ ద్వారా గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెరికా గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ సభ్యుడైన బత్తిని నవీన్‌కుమార్ (వెల్లుల్ల), గేట్స్ ఆధ్వర్యంలో మృతి చెందిన రాజు కుటుంబానికి ఒక లక్ష రూపాయలు, గంగాధర్ కుటుంబానికి 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ పత్రాలను వారి నివాసాలకు వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరి తిరుపతి, బత్తిని శంకర్ గౌడ్, కోలు పెద్ద గంగారాం, మంతెన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా రవీందర్‌రావు

ఎలిగేడు,ప్రభాతవార్త :



అక్టోబర్ 6,7 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ఎలిగేడు మండలం ధూళికట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.రవీందర్‌రావును రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర బాధ్యులుగా ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్,ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, పిఆర్టియు మండల అధ్యక్షుడు యుగేందర్‌లో కృతజ్ఞతలు తెలిపారు.

# హిజ్రాపై ప్రేమ... పెద్దలను ఒప్పించి పెళ్లాడిన యువకుడు

గొల్లపల్లి,ప్రభాతవార్త :
ఆ ట్రాన్స్‌జెండర్‌పై అతనికి ప్రేమ పుట్టింది. రెండు సంవత్సరాలుగా వీరు ప్రేమించుకుంటున్నారు. చివరకు ఆ ప్రేమ పెళ్లిగా మారి వారి ఇరువురి జీవితాల్లో ఆనందాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యువకుడు, మల్యాల మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన హిజ్రాతో రెండేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. దీంతో వారు ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంతగా కలిసిపోయారు. ఇక ప్రేమలో



పడిన వీరు ఎలాగైనా పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో యువకుడు ఇరు కుటుంబాల ఇంట్లో వారికి నచ్చజెప్పి బంధువులు, ట్రాన్స్‌జెండర్ సభ్యుల సమక్షంలో లక్ష్మీపూర్ గ్రామంలోని శివాలయంలో హిజ్రాను వివాహం చేసుకున్నాడు. ఇక ఈ ప్రేమ పెళ్లి ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో సంచలనంగా మారింది.

# ఆది కవి వాల్మీకి జయంతి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
భారతీయ సాహిత్యానికి ఆద్యుడు, రామాయణ రచయిత ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలను తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదికవి వాల్మీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండాల్సిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి గ్రామ శాఖ అధ్యక్షుడు మోట్ల భాస్కర్, ఉపాధ్యక్షులు మోట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి మేకల కిషన్, మేకల రాజు, మేకల శ్రీనివాస్, బోయ రవి, బోయ బాల కిషన్, మేకల తిరుపతి, మాజీ సర్పంచ్ మాట్ల మధు, కాంగ్రెస్ నాయకులు ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆసరి బాలరాజు యాదవ్, తాళ్ళపల్లి శ్రీనివాస్, పబ్బతి కృష్ణా రెడ్డి, ప్రబతి శ్రీనివాస్, నర బాల్రెడ్డి, కందుకూరి మనోజ్ గౌడ్, గుర్రాల గుంది పోచయ్య, గ్రామస్తులున్నారు.

# కుక్కకాటుతో బాలుడికి గాయాలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:
కుక్కకాటుతో బాలుడితో పాటు మరికొంత మందికి గాయాలయిన సంఘటన గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన అశ్విన్ ఎనమిదేళ్ల బాలుడు కుక్కకాటుకు గురయ్యాడు. బాలుడితో పాటు మరి కొంతమందికి కుక్కకాటుకు గురుకావడంతో తక్షణం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలివెళ్లారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సకు అందించే మందులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో భయట నుండి ఖరీదు చేసుకోవల్సిన పరిస్థితి నెలకొనివుందని మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎగదండి స్వామి ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో మందులు ఉండే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటి నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మందుల కొరతపై ఆస్పత్రి వైద్యాధికారి సృజన్‌ను వివరణ కోరగా కుక్కకాటుకు సంబంధించిన మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. మందుల విషయంపై ప్రజలు ఏలాంటి ఆందోళన చెందవద్దని కోరారు.

## కన్నుల పండువగా గరుఢసేవా మహోత్సవం

### -స్వామివారికి దర్శించుకున్న భక్తులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని హరిహర దేవాలయంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గరుఢసేవా మహోత్సవం గురువారం కన్నుల పండువగా సాగింది. ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని గరుఢసేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులతో పాటుకట్నకానుకలు సమర్పించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహోత్సవాలలో భాగంగా స్వామివారి గరుఢసేవా మహోత్సవం నిర్వహించగా శుక్రవారం తెల్లవారిజామున స్వామివారి రధోత్సవం జరుగనుంది. రధోత్సవం పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది. స్వామివారి బ్రహోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త



ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకుని వాల్మీకి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన చేసిన చేసిన సేవలను కొనియాడారు. బోయవాణిగా జీవితం గడిపిన వాల్మీకి నారద మహర్షి దివ్వ ఉపదేశంతో ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాగ్రంధాన్ని ఆది కావ్యంగా పూర్తి చేసిన గొప్ప వ్యక్తన్నారు. మహర్షి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘ అధ్యక్షుడు మండ్ల బాలయ్య, పెరుక పెంటయ్య, లక్ష్మణ్, కిష్టయ్య, నర్సింలు, శ్రీనివాస్, నవీన్, గుడ్ల రవి, దన్నపు నారాయణ, భాను, చంద్రం, లింగం, హన్మాండ్లు, సుభాష్, రామవ్వ, మౌనిక, ఎల్లవ్వ, లక్ష్మిలతో పాటు పలువురు వాల్మీకి సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

### - అందించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునః నిర్మాణం తంగళ్ళపల్లి మండలం చింతపల్లెలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సుమారు 10లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్నారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయాని నిర్మాణానికి సెస్‌చైర్మన్ చిక్కాల రామారావు ఆయనవంతుగా 50వేల రూపాయల చెక్కును ఆలయకమిటీ సభ్యులు చీమల ప్రశాంత్ యాదవ్, సామనపల్లి శేఖర్, మామిళ్ల మహేష్‌కు ఆయన నివాసంలో గురువారం అందించారు. పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన చిక్కాల రామారావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్‌ఎఫ్‌డిపిలో ప్రతీ మత్స్యకారుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### - కాంగ్రెస్ జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నేషనల్ ఫిషరీష్ డిజిటల్ ప్లాట్ ఫారంలో ప్రతీ మత్స్యకారుడు, మత్స్య కార్మికురాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని సర్టిఫికేట్ పొందాలని కాంగ్రెస్ జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌ఎఫ్‌డిపి ఫిషరీస్ వాలటా దారులందరికీ పని ఆధారిత గుర్తింపుల డేటాబేస్‌ను రూపొందించడం ద్వారా, భారతీయ ఫిసటీస్, ఆక్వాకల్చర్ రంగాన్ని లాంఛన ప్రాయంగా అధికారికంగా చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. క్రెడిట్ యాక్సెస్, వివిధ మత్స్య పంటల భీమా, శిక్షణ, సామర్థ్యం పెంపు, వివిధ రకాల అనేక ఫీచర్లను ఆఫర్ చేయడం ముఖ్య ఉద్దేశంగా ఈ సర్టిఫికేట్‌ను అందించడం జరుగుతుందని, ప్రతీ మత్స్యకారుడు, మత్స్య కార్మికురాలు సర్టిఫికేట్ పొందాలని సూచించారు.

## మానసిక సమస్యలపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం లింగన్నపేట ఆరోగ్య కేంద్రంలో మానసిక సమస్యలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేసి తమ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మానసిక రుగ్మతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సీహెచ్ఓ రమేష్, సూపర్‌వైజర్‌లతో పాటు ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించిన ఎల్‌విపి కంటి ఆసుపత్రి చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎల్‌విపి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 50వేల కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేసి రికార్డు సాధించిన సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను ఎల్‌విపి కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వర్ రావు అభినందించారు. 50వేల కార్నియా శస్త్ర చికిత్సలు జరిపిన సందర్భంగా జరిగిన వేడుకలకు సదాశయ ఫౌండేషన్ కు ఆహ్వానం పంపారు. వారి పిలుపు మేరకు బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఎల్‌విపి కంటి ఆసుపత్రికి ఓదెల, జమ్మికుంట, గోదావరిఖని, హన్మకొండ, కమాన్‌పూర్, అబ్బిడిపల్లి, కన్నాల ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్నియా మార్పిడి శస్త్ర చికిత్సలు 50వేలు జరగడానికి సహకారం అందించిన వివిధ ప్రాంతాల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు ఆహ్వానించగానే సుదూర ప్రాంతాల నుండి వచ్చి జయప్రదం చేసిన వారందరికి చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వర్ రావు, ఐ బ్యాంక్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సునీత, దాస్ నెట్ వర్క్ డైరెక్టర్ డాక్టర్ సుజాత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెయస్ వాసు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం. నరహరి, లయన్స్ క్లబ్ కమాన్‌పూర్ ప్రధాన కార్యదర్శి శంకర్, ప్రతినిధులు పృథ్వీరాజ్, జి. వెంకటేశ్వర్లు, ఎం. జగదీశ్వర్, వేణు, సంతోష్, శంకర్, చంద్రశేఖర్, అబ్బిడిపల్లి మాజీ సర్పంచ్ ఒజ్జ కోమల శ్రీనివాస్ లను చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వర్ రావు ప్రశంస పత్రంతో సత్కరించి అభినందించారు.



# బంగారం చోరీ కేసును చేధించిన కమలాపూర్ పోలీసులు

## -- నలుగురి అరెస్టు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని ఓ వృద్ధురాలి నివాసంలో జూలై 23. 2024 సుమారు 3 తులాల (29 గ్రాములు) బంగారు గొలుసు చోరీకి పాల్పడ్డ దొంగలను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి పంపారు. ఈ సంవత్సరం జూలై 23 తేదిన రాత్రి సమయంలో కమలాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో గల ఒక ఇంట్లో నుండి ఒక వృద్ధ మహిళ బయటికి వచ్చే క్రమంలో మాటేటి రమేష్ అను అతడు కంగన్ హాల్ గద్దె పై నుండి లోపలికి దూకి వృద్ధ మహిళ మెడలో నుండి సుమారు 3 తులాల బంగారు పుస్తెలతాడు దొంగలించారు. ఆ సమయంలో మొగిలిచర్ల ప్రశాంత్ నుండి ఉండి ఎవరొస్తున్నారు అన్నది గమనించకుంటూ రమేష్ కు సహకరించాడు. దొంగలించిన బంగారాన్ని విక్రయించి లాభాలను పంచుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. ఆ తర్వాత ఆ బంగారం ను అమ్మి లబ్ధి పొందాలని విషయంలో సహకరించిన పల్లెపు లక్ష్మినారాయణ, వెనిశెట్టి పున్నం చందర్ లను, రమేష్, ప్రశాంత్ లను గురువారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గూడూరు ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకోని వారి వద్ద పట్టుకోని వారి వద్ద నుండి 29 గ్రాముల కరిగించిన బంగారపు ముద్ద, 20వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు

**చందుర్తి, ప్రభాతవార్త.**

పిఆర్‌టియు టిఎస్ చందుర్తి శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. చందుర్తి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల శ్రీనివాస్ చారి, కొడగంటి తిరుపతి ఆధ్వర్యంలో సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ హాజరై మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పిఆర్‌టియు టిఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కేవలం పిఆర్‌టియు టిఎస్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. గత పిఆర్‌సిలో 30శాతం ఫిట్మెంట్, ఉద్యోగ పదవీ విరమణ వయస్సు 61 సంవత్సరాలకు పెంచిన రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, జువ్వాడి అనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడేపు గోవర్ధన్ తదితరులున్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరు నమోదు కార్యక్రమం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**

త్వరలో జరుగబోయే కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలను గురువారం సందర్శించి ఆ పాఠశాలల ఉపాధ్యాయు




ఆధ్యాపకులు విధిగా ఓటు నమోదు చేసుకోవాలని ఫాం 19లను అందజేశారు. ఆరు సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాల సర్వీస్ కాలానికి తగ్గకుండా బోదన అనుభవ ఉన్న వారంత అర్హులేనని తెలిపారు. ఈ కార్యక్రమలో మండల విద్యాధికారి కే. దామోదర్‌రెడ్డి, పీఆర్‌టీయూ మల్లాపూర్ శాఖ అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేశరాజ్, రాజేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్కడి శ్రీనివాస్‌రెడ్డి, కోగిల కృష్ణ, కుంబాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగరావు, మండల పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని




ఎబివిపి కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయని కారణంగా, దాదాపు 7500 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయిన రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికేట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, ప్రకాష్, రాము, కార్తీక్, సాత్విక్, విష్ణు, శ్రీనాథ్, రంజిత్, సిద్ధార్థ, శివ కుమార్, మహేష్ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలి

## పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపల్లి ఆనంద్‌రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కరీంనగర్ మెదక్-నిజాంబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనంద్‌రావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గర్ల్స్ హై స్కూల్ వీక్లి బజార్ పురాణిపేట్ ధరూర్ కాలనీ ధరూర్ కెజిబివి గాంధీనగర్ హైస్కూల్,పోర్ట్,కాజీపూర్ హై స్కూల్ పాఠశాలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 2018 నవంబర్ నుండి 2024 నవంబర్ వరు ఆరు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో బోధించి ఉండాలని వారు తెలిపారు. నవంబర్ ఆరో తేది లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజాంబాద్ ఉపాధ్యాయ పిఆర్టీయుటిఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2024 డిఎస్సీ ద్వారా నియామకమైన నూతన ఉపాధ్యాయులను పిఆర్టీఎస్‌లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు విద్యాదేవి ప్రధాన కార్యదర్శి పద్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందన, రజిత, జిల్లా ఉపాధ్యాక్షులు శ్రీదేవి, షఫీ ప్రవీణ్, మీర్జా అబ్దుల్లా బేగ్ రాజేష్ బసిత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

## - దళారులను రైతులు నమ్మి మోసపోవద్దు
## - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, ఫ్యాక్స్ చైర్మన్ బండి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఫ్యాక్స్) ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం ఒగులాపూర్, గండి లచ్చపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ఎఎంసి చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2024 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసిందని తెలిపారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2వేల 3వందల 20 రూపాయలు, కామన్ గ్రేడ్ ధాన్యానికి 23 వందల రూపాయల ధర ప్రభుత్వం నిర్ణయించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే ముందు వారి వెంట పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాటు చేయాలని, అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాలకు వచిచన ధాన్యం తడవకుండా టార్పిన్ కవర్లు అందుబాటులోఉంచాలని నిర్వాహకులకు సూచించారు. సర్టిఫై చేసిన ధాన్యంను సన్న రకం, దొడ్డు రకం వేరువేరుగా మాత్రమే కొనుగోలు చేయాలని, అలార్ట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని అన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా జరిగే విధంగా చూడాలని, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం, ఫ్యాక్స్ డైరెక్టర్లు బండి దేవేందర్, సురేష్, ఎఎంసి డైరెక్టర్లు, పొన్నాల పరశు రాములు, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ల రాములు, మాజీ వైసిపి జంగిటి అంజయ్య, నాయకులు పొన్నం లక్ష్మణ్, కొత్త రవీందర్, బాబు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి

**ప్రతిరోజు 40 ధరఖాస్తులు పూర్తి చేయాలి**

**వాటి వివరాలను డాష్‌బోర్డుపై పొందుపరచాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ద నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు.గురువారం రోజున కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో ఎల్ఆర్ఎస్ పెండింగ్ ధరఖాస్తులకు టౌన్ ప్లానింగ్ మున్సిపల్,రెవిన్యూ ఇరిగేషన్,ఎంపిడివో అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అదనపు లాగిన్ల ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అలాగే ఎల్1 ఆఫీసర్లు ప్రతిరోజు 40 ధరఖాస్తులను పూర్తి చేయాలని తెలిపారు.వార్డు ఆఫీసర్లకు అడిషనల్ లాగిన్ చేపియాలని వారికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు.ప్రతిరోజు ఎన్ని ధరఖాస్తులు చేస్తున్నారు.ప్రతి ఒక్కరూ అధికారి ద్వారా 40 అప్లికేషన్లను ప్రాసెస్ చేయాలని సూచించారు.రోజువారి ధరఖాస్తు వివరాలను డాష్‌బోర్డు పొందుపర్చాలని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ పురోగతిని పర్యవేక్షించడానికి స్ప్రెడ్‌షీట్‌ను పురోగతిని పర్యవేక్షించాలని మున్సిపల్ కమీషనర్ ఆదేశించారు.శిఖం భూముల్లో,వక్ఫ్ భూములు,కమర్షియల్ పబ్లిక్ ల్యాండ్ జోన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్లియర్ చేయమని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి,మున్సిపల్ ,రెవెన్యూ,ఎంపిడివోలు ,ఎంపివో, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన,ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన కోసం జిల్లా పరిధిలో ఉన్న అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.సహజ మరణం,ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీకి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక భరోసా ఇస్తుందని ఆయన అన్నారు.కార్యక్రమానికి సంబంధించి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్,బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల బ్రాంచీలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఖచ్చితంగా శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని సూచించారు.ఇప్పటికే అన్ని బ్యాంకుల కార్యక్రమానికి సంబంధించి కార్యచరణ రూపొందించాలని అమలు పరచడానికై తగు ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్ తెలిపారు.



# జిఎం కార్యాలయంలో బడాఖానా

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో అన్ని డిపార్ట్‌మెంటల్ ఆధ్వర్యంలో ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర బడాఖానా సహపంక్తి భోజనాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా



కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ స్వయం భోజనాలను వడ్డించి, జిఎంకార్యాలయం ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ గుప్తా, ఇన్‌ఛార్జి ఎస్ఓటుజిఎం ఆంజనేయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పిఓ చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, అధికారులు కుమారస్వామి, జితేందర్ సింగ్, హన్మంత రావు, కర్ర, ధనలక్ష్మి బాయి, వీరారెడ్డి, ఫిట్ సెక్రటరీ రాజు తదితరులున్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వెంటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. వేద బ్రహ్మణుల మంత్రోచ్చరణలతో అలివేలు మంగ



పద్మావతితో స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణమహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణమహోత్సవం అనంతరం సాయంత్రం స్వామివారిని రథోత్సవంపై పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారి కళ్యాణమహోత్సవ కార్యక్రమాలను శ్రీ వెంకటేశ్వర భక్త మండలి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఎలక్ట్రికల్ బల్బుల దొంగలు ఎవరు...?

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని కొలువై గ్రామంలో ఎలక్ట్రిక్ బల్బులు దొంగతనం చేసి ఎవరికి తెలియకుండా దాచుకున్నట్లు కొలువై గ్రామ ప్రజలు గ్రూప్‌లో చర్చించుకుంటున్నారు.గత గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఎంతో కష్టపడి శ్రమపడి ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మహిళలు బతుకమ్మ నిమజ్జనం చేసేందుకు వీలుగా దారి వెంట చెరువుపైన ఎంతో శ్రమపడి చాలా బల్బులను ఏర్పాటు చేశారు.పండుగ అనంతరం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన ఎలక్ట్రిక్ బల్బులను దొంగలించి దాచుకున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.దొంగలించిన వారు ఎవరు అనేది అందరికీ తెలుసని,దొంగలించిన సొత్తును గ్రామ పంచాయతీ పరిసరాల్లో వదిలేస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా బాగుంటుందని అనవసరంగా ఊరి సంపదను దొంగిలిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.ఈ దొంగతనం విషయమై పోలీస్‌స్టేషన్‌లో రిపోర్ట్ చేసినట్లు కార్యదర్శి తెలిపారు.దొంగిలించిన వారిని భవిష్యత్తులో గుర్తించి తగిన బుద్ది చెప్తామని గ్రామస్తులు తెలుపుతున్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ కు వచ్చి మద్ధతు ధరలు

### ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం

జమ్మికుంట, ప్రభాత వార్త:

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ కు వచ్చి మద్దతు ధరలు పొందాలని ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి జమ్మికుంట పరిధిలో ఉన్న వైభవ్ కాటన్, వజ్రకల్ప కాటన్, లక్ష్మీకాటన్, నరసింహ కాటన్, సరిత కాటన్, రాజశ్రీ కాటన్, సీతారామ కాటన్ జిన్నింగ్ మిల్లులను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫికేషన్ చేయబడినదని, సాఫ్ట్ వేర్ ఇన్స్టాలేషన్ చేయబడినదని ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటి వారి ఆధ్వర్యంలో భారతీయ పత్తి సంస్థ, వరంగల్ శాఖ వారి ద్వారా పత్తి కొనుగోళ్ళు ఏర్పాటు పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రైతులు మీరు పండించిన పత్తిని సిసిఐ వారికి అమ్ముకునే ముందు మీ వెంట ఆధార్ కార్డ్, పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తప్పనిసరిగా వెంట తీసుకోని రావాలని తెలిపారు. పత్తిని ఆరబెట్టుకోని తేమ 8 శాతం నుండి



12 వరకు ఉండే విధంగా పత్తిని తీసుకోని వచ్చి సిసిఐ కి అమ్ముకోవాలని తెలిపారు. సిసిఐ పత్తి మద్దతు ధర రూ. 7521 నుండి 7720.16 ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# వంగపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



బోయ సంఘం సంస్థ కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వాల్మీకి గొప్ప మహర్షి, రామాయణ రచయిత అని కొనియాడారు. అతని ఆదర్శాలను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహర్షి వాల్మీకి ఆచరించిన ఆదర్శాలను మనం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామశాఖ బోయ సంఘం గౌరవ అధ్యక్షుడు పెనుకుల సారయ్య, అధ్యక్షులు పెనుకుల చందర్, ఉపాధ్యక్షుడు నరేందర్, సాంబయ్య, కొండల్, ఓదేలు, రాజేందర్, రమేష్, రవీందర్, కుల పెద్దమనుషులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకోని ఓదెల కోదండ రామాలయం సన్నిధిలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పుట్టను సంస్కృతంలో వల్మీకం అంటారని నుంచి బయటపడ్డ రత్నాకరుడు ఆనాటి నుంచి వాల్మీకి మహర్షిగా మారాడని, అక్షర జ్ఞానం లేని రత్నాకారుడు సంస్కృతంలో రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. దొంగ నుండి పవిత్ర గ్రంథం అయిన రామాయణాన్ని రచించించిన మహోన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోగే సదానందం, కార్యదర్శి మీనుగు సంతోష్, కోశాధికారి మీనుగు రమేష్, బోగే కుమార్, మండల రాజు, బోగే నవీన్, బోగే కుమారస్వామి, సోగల ప్రవీణ్, బోగే శ్రీనివాస్, మండల శ్రీనివాస్, కుడుదుల సతీష్, మీనుగు రాకేష్, బోగే సాయి, ఉజ్జెతుల అజయ్, బోగే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

పాలకుర్తి, ప్రభాత వార్త:



మండలంలోని జేడి నగర్ యూనివర్సిటీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న గోదావరిఖనిలో జరిగిన పోటీలలో పాల్గొని పాఠశాలకు చెందిన తమ విద్యార్థులు ఈనెల 18 నుండి 30వ తారీకు వరకు జరిగే సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు అర్హత సాధించారని ఆయన వివరించారు. పాఠశాలకు చెందిన రిషిత, అంతర చపురియా అస్తా సింగ్ ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇస్మాయిల్ తో పాటు హెచ్ఎం అఫ్జల్, పిఈటి సంతోష్ లు పాల్గొన్నారు.

# అలయ్ బాలాయ్ విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త :



ఈనెల 20వ తేదీన తిమ్మాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అలయ్ బాలాయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పిలుపునిచ్చారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాయ్ బాలాయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ముఖ్య అతిథులుగా రానున్నారని జివిఆర్ తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మండల నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నల్ల గోవిందరెడ్డి, గోపాల్‌రెడ్డి, కొసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, మాజీ సర్పంచ్ రాజుయాదవ్, శాతరాజు యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ మల్లారెడ్డి, మల్క నారాయణ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రెడ్డి సంపత్‌రెడ్డి, కవ్వల స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు ఇదుమాళ్ల సంపత్, సొసైటి చైర్మన్ పారిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూమా అనిల్, కనుకం ఓదెలు కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# జంబు ద్వీప మహా కవి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణ ను విజయవంతం చేయండి

జమ్మికుంట, ప్రభాత వార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అక్టోబర్ చివరి వారంలో అత్యంత వైభవంగా జంబుద్వీప మహా కవి చక్రవర్తి ఎర్ర ఉపాలి విగ్రహ ఆవిష్కరణ ను విజయవంతం చేయాలని టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, మేధావులు కలుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాల ఆవిష్కరణలో భాగంగా జమ్మికుంట పట్టణంలో టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) నివాసంలో గురువారం కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఉపాలి కుమారుడు ఎర్ర సూర్య నూనె, ప్రముఖ బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, సీనియర్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పుట్టను సంస్కృతంలో వల్మీకం అంటారని నుంచి బయటపడ్డ రత్నాకరుడు ఆనాటి నుంచి వాల్మీకి మహర్షిగా మారాడని, అక్షర జ్ఞానం లేని రత్నాకారుడు సంస్కృతంలో రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. దొంగ నుండి పవిత్ర గ్రంథం అయిన రామాయణాన్ని రచించించిన మహోన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేత రమేష్, బచ్చు శివ శంకర్, మొలుగూరి దిలీప్ లతో పాటు మున్సిపల్ ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిన ప్రధాని మోడీ

**- బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రధాని మోడీ దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో బిజెపి నాయకులు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ దేశానికి భరోసా ఇచ్చే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. దేశంలో జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో ప్రజలు బిజెపి పని తీరును చూసి పట్టం కడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పరిమితిని మించి అడ్డగోలుగా హామీలు ఇచ్చి గెలిచిన రెండు, మూడు రాష్ట్రాలు కూడా దివాల అంచున ఉన్నాయని, అన్నారు. రామగుండంలో ప్రతి ప్రజా పోరాటంలో బిజెపి ముందుంటుందని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపిని తెలంగాణలో మరింత బలోపేతం చేస్తామని, సభ్యత్వాలు అధిక సంఖ్యలో చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీలా, శారద, సరిత, హైమావతి, సరిత, కవిత, దివ్య, భాగ్యవతి, సౌజన్య, వనజ, మాధవి, అరుంధతి తదితరులున్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించని కారణంగా విద్యా సంస్థలను నడపటం భారంగా మారింది

**- ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు**

**- నల్లబ్యాడ్జీలతో నిరసన**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించని కారణంగా ఆర్థిక భారంతో విద్యా సంస్థలను నడపటం భారంగా మారిందని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాలలకు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో విద్యా సంస్థలను నిరవధికంగా బంద్ పాటిస్తున్నట్లు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పిజి కాలేజీ మెనేజ్మెంట్ అసోసియేషన్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డిగ్రీ అండ్ పిజి కళాశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దసరా పండుగకు ముందు విడతల వారిగానైనా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్న ఇప్పటి వరకు స్పందించ లేదని, గత మూడు సంవత్స రాలుగా ఫీజురియంబర్స్ మెంట్ తోపాటు విద్యార్థులకు రావాల్సి న స్కాలర్ షిప్‌లు రావడం లేదని అన్నారు. నిరుద్యోగులు ఉపాధి కోసం విద్యా సంస్థలను స్థాపిస్తే ప్రభుత్వాలు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకుగ ఉరి చేస్తున్నాయని వారు ఆరోపించారు. ఆర్థికంగా ఇబ్బందులతో కుటుం బాలను పోషించుకోలేని స్థితిలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయని, ఇప్పటికైనా



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పిజి కాలేజీ మెనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్ హెచ్చరించారు.

## నిత్య జీవితంలో క్రీడలు అవసరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నిత్య జీవితంలో క్రీడలు అవసరం, క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందని, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కీర్తిశేషులు కొంతం శ్రీనివాస్ రెడ్డి స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, సిఐ కొండ పాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 26 టీంలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని నిర్వహకులు కొంతం మురళీధర్ రెడ్డి, రావుల జీవన్ రెడ్డి తెలిపారు. మొదటి రోజు ఎస్‌కె 11 వర్సెస్ పెద్దపల్లి బాయ్స్ మధ్య పోటీ జరిగింది. కొంతం శ్రీనివాస్ రెడ్డి అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కార్యాలయంలో వాల్మీ జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆది కవి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆది కవి వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆది కవి వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ తదితరులున్నారు.



## ప్రపంచ హస్ పైస్, పాలియేటివ్ కేర్ దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలోని పాలియేటివ్ కేర్‌లో ప్రపంచ హస్ పైస్, పాలియేటివ్ కేర్ దినోత్స వాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర ంగా కేక్ కట్ చేసి కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కార్యక్రమంపై తీర్మాణం చేసి పది సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ఈ సంవత్స రం థీమ్ టెన్ ఇయర్స్ నిన్స్ ద రెజెల్యూషన్ : హౌ ఆర్ యు డూయింగ్‌గా నిర్ణయించడం జరిగిందని అన్నారు. పాలియేటీవ్ కేర్‌లో పని చేస్తున్న డాక్టర్లను, సిబ్బందికి అవసాన దశ రోగులకు అతిథులుగా భావించి సేవలు అందించాలని, వారితో అప్యాయంగా మాట్లాడాల సూచించారు. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి, ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవి సింగ్, ప్రోగ్రాం అధికారి ఎన్‌టిఇపి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ బి.శ్రీరాములు, పాలియేటివ్ కేర్ వైద్యాధికారి డాక్టర్ హరికిషన్ సింగ్, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎ.మధుసూదన్, పాలియేటివ్ కేర్ సిబ్బంది ఉన్నారు.

## జిఎం కార్యాలయంలో ఆదికవి వాల్మీకి జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఇన్‌ఛార్జి ఎస్‌ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్ హాజరై ఆది కవి వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ వేడుకలను జరుపుకోవడం మనం కూడా ఆదర్శప్రాయంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, పర్స నల్ మెనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఎఐటియుసి జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి రాజు, జిఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులున్నారు.





# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ


## ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సె ర్లు, ఆఫీసు సిబ్బందితో కలిసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామా యణం రచించి ఆదికవిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన వాల్మీకి సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారని, అందుకే ఆయనకు ఆది కవి అని బిరుదు కూడా ఉందని, వాల్మీకి రచించిన రామాయణాన్ని మతపరమైన ప్రాముఖ్యత మాత్రమే కాదని, జీవితంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగానూ గుర్తింపు ఉందని, అలాంటి గ్రంథాన్ని అందించిన మహాకవి ఆది కవి వాల్మీకి మహర్షికి నివాళి అర్పించడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సె లర్లు తూముల శుభాష్, బొంకూరి భాగ్యలక్ష్మి సన్నీ, పాగాల సోనీ శ్రీకాంత్, తాడూరి పుష్పకళ శ్రీమాన్, టిపిఎస్ వినయ్, జెఎఓ నాగవేణి, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, అనిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాంమోహన్ రెడ్డి, పులిపాక రాజు తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్, సవేరా ఆప్టికల్‌సలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో కార్యదర్శి, అఫ్తాల్మిక్ ఆఫీసర్ లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి శస్త్ర చికిత్స లు అవసరమైన వారికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఛార్టర్డ్ గవర్నర్, రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో లయన్స్ కంటి ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఐ స్క్రీనింగ్ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పూదరి దత్తా గౌడ్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలకురైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 17న గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు వరంగల్ జిల్లా ఇన్ఫాంట్ జీసస్ కాన్వెంట్ పాఠశాల మైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు స్థానిక రైజింగ్‌సన్ పాఠశాల విద్యార్థిని బ్లెస్సీ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థినిని అభినందించారు.

# చత్రపతికి అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ అవార్డు

– చిత్ర నిర్మాతగా గేయ రచయితగా రెండు అవార్డులు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణానికి చెందిన సినిమా పాటల రచయిత పుస్తక రచయిత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ నిర్మించిన లఘు చిత్రానికి అంతర్జాతీయ పురస్కారం లభించింది. ఈ మేరకు ఈనెల 17న ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లోని జయదేవ్ భవన్‌లో ఇంటర్నేషనల్ ఫిలిం మేకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్స వంలో చత్రపతి నిర్మించిన తాగుబోతు తండ్రి చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ నిర్మాతగా అవార్డు, రచయితగా నాన్న నా తప్పేంటి లఘు చిత్రంలో ఒక పాటకు అంతర్జాతీయ అవార్డు రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయనకు రెండు అవార్డులు వచ్చాయి. చత్రపతి గత కొద్ది కాలంగా సామాజిక సేవతో పాటు యూట్యూబ్‌ద్వారా సందేశాత్మకంగా చిత్రాలను నిర్మిస్తూ సమాజానికి సందేశాన్ని అందిస్తున్నారు. ఇప్పటివరకు ఆయన 90 లఘుచిత్రాలకు పైన నిర్మించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ మాట్లాడుతూ రాసిన పాటకు



అంతర్జాతీయ గుర్తింపు రావడం హర్షనియంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సందేశాత్మక చిత్రాలను నిర్మించి సమాజ అభివృద్ధి కోసం మార్పు కోసం కృషి చేస్తానని అన్నారు.




## కేసిఆర్ పాలనలో అగ్రశిఖరాన విద్యా వ్యవస్థ

– మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం ఎంతో బలోపేతంగా నిర్మించి ఇచ్చిన గురుకుల వ్యవస్థను కనీసం నిర్వహించడం కూడా చేతకాని రేవంత్ సర్కార్ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచెటు అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 1000కి పైగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థాపించి సన్న బియ్యం అన్నంతో బువ్వపెట్టి, ఒక్కొ విద్యార్థిపై సంవత్సరానికి 1.20 లక్షలకు పైగా ఖర్చు చేసి సబ్బండ వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించింది. బిఆర్ఎస్ సర్కార్ అని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతేవిద్యా వ్యవస్థను మెరుగు పర్చడానికి కెసిఆర్ చేసిన కృషి అసామాన్యమని అన్నారు.

## హెల్మెట్ ధరించండి... రక్షణ పొందండి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



హెల్మెట్ ధరించి రక్షణ పొందాలని సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ ధరించండి-రక్షణ పొందండి, తల మీదే-రక్షణ మీదే అని అంబేద్కర్ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనాలు నడిపే వారికి, ప్రజలకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. హెల్మెట్ పెట్టుకోపోవడం వలన జరిగే ప్రమాదాలను వివరించారు. ఒక వ్యక్తి కుటుంబంలో తన మోటార్ సైకిల్ అతివేగంగా నడిపి ప్రమాదవశాత్తు అజాగ్రత్త వలన చనిపోతే ఆ కుటుంబం పడే బాధను ఎవరూ కూడా ఓదార్చలేరని, అందుకే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించచాలని, తన కుటుంబ సంతోషం కొరకైనా డ్రైవింగ్ రూల్స్ పాటించా లని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులున్నారు.

## చెడిపోయిన మూడు డెడ్ బాడీ ఫ్రీజర్స్‌ను బాగు చేయించండి

– డిహెచ్‌పిఎస్ నాయకులు మద్దెల దినేష్



**గోదావరిఖని, ప్రభాతవార్త.** చెడిపోయిన మూడు డెడ్ బాడీ ఫ్రీజర్స్‌ను బాగు చేయించాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) నాయకులు మద్దెల దినేష్, ఏర్రల రాజయ్య కోరారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎవరైనా దురదృష్టవశాత్తు మృత్యువాత పడితే వారికి ఫ్రీజర్లు ఉచితంగా అందజేయాలనే ఉద్దేశంతో గతంలో ఉన్న ఐఎఎస్ అధికారికి తమవంతుగా వినతి పత్రాలు ఇవ్వగా, ప్రభుత్వం ద్వారా మూడు ఫ్రీజర్స్, వైకుంఠ దామాలు అందుబాటులో తెచ్చారని తెలిపారు. దాదాపు మూడు, నాలుగేళ్ల నుంచి అమలుకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్న పట్టించు కునే నాథుడే లేకుండా పోయాడని, సామాన్య ప్రజలు ఎవరైనా మృతి చెందితే బయట నుంచి ఫ్రీజర్స్ కిరాయికి తెచ్చుకోవాలంటే ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వాటికి మరమ్మత్తులు చేయించి, అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

## బోనస్ ఇప్పించినందుకు హర్షం ప్రకటిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా బోనస్‌ను ఎఐటియుసి యూనియన్ ఇప్పించినందుకు సెక్యూరిటీ గార్డులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎఐటియుసి అనుబంధ సింగరేని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు ఎం.ఎ.గౌస్ తెలిపారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్జీ 1 ఏరియాలో ఇంకా నర్సరీలో పని చేసే వారికి, కొన్ని జోన్‌లలో పని చేసే కార్మికులకు లాభాల్లో వాటా బోనస్ జమా కాలేదని, వారికి కూడా ఆర్జీ 1 అధికారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగా ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సంతోష్‌కు డబ్ల్యూజెఐ మద్దుతు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఖమ్మంలో 400 మంది జర్నలిస్టులకు నివేషణ స్థలాలు కేటాయిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి వర్గం తీర్మాణం ఆమోదించి, ఏడాది దాటిపోతున్నప్పటికీ, కేటాయింపు ప్రక్రియలో అడుగు ముందుకు పడకపోవడంతో, సంతోష్ అనే జర్నలిస్టు ఆమరణ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా దీక్ష విరమించి, విశ్రాంతి తీసుకుంటున్న సంతోష్‌ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు న్యాలకొండ అనిల్ రావు గురువారం కలిసి డబ్ల్యూజెఐ తరుపున మద్ధతు తెలిపారు. నివేషణ స్థలాల కోసం ఖమ్మంలో జరిగే జర్నలిస్టు పోరాటాలకు డబ్ల్యూజెఐ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఘనంగా అదికవి వాల్మీకి మహర్షి జయంతి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ గుర్రం నీరజ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది కావ్యం రామాయణ మును సంస్కృతములో రచించినందున వాల్మీకి రామాయణముగా ప్రసిద్ధిగాంచినదని ఈయనను ఆదికవి, ఋక్షకుడు, బార్గవుడు, కవికోకిల, వ్యాక్యా విశారదుడు, మహాజ్ఞాని, భగవాన్ వాల్మీకిమహర్షి అని కూడా పిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పన పల్లి విజయలక్ష్మి, కౌన్సిల్ సభ్యులు కొత్తూరి మ హేష్, అదికారులు మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, మహేశుని మల్లేశం, నలుమాచు రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాలల ఆధ్వర్యంలో ఆందోళన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మెనేజ్మెంట్ అసోసియేషన్ సూచన మేర చేపట్టిన నిరవధిక ఆందోళనలో భాగంగా శ్రీవాణి డిగ్రీ కళాశాల, సాధన కళాశాలకు రావాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు 3 సంవత్సరాల నుంచి విడుదల కాకపోవడంతో సమ్మె చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపల్ బండారి కమలాకర్, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్, నరేష్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం తదితరులున్నారు.

## కాంగ్రెస్ నాయకుల అక్రమాలను అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున ఆందోళనలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.** రామగుండం నియోజక వర్గంలో ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మినగర్, కల్యాణ్ నగర్, మేదర్ బస్తీ ప్రాంతాలలో మరోసారి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, దానికి నిదర్శనమే 29.50 కోట్ల అభివృద్ధి పనులను నిలిపివేయడమని బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. వ్యాపారులందరినీ భయబ్రాంతులకు గుర ఇచేస్తూ రోడ్ల వెడల్పు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులను గాని, కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి అక్రమాలను ఎత్తి చూపినటువంటి నాయకులను భయబ్రాంతులకు గురి చేయడం చాలా దుర్మార్గమైనటువంటి చర్యని, ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా స్థానిక ఎమ్మెల్యే, వారి వారి అనుచరులను నిరోధిస్తారని ఆశిస్తున్నామని, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, దీనికి లక్ష్మినగర్‌లోని వ్యాపారలందరూ సహకరించాలని, అన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అక్రమాలను అడ్డుకోవడానికి బిజెపి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతుందని అన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



ప్రభుత్వ అధికార యంత్రాంగం, కలెక్టర్ చొరవ తీసుకోని పత్తి మిల్లు యజమానులతో చర్చలు జరిపి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా, అలాగే గ్రామాలలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులను దోపిడి అరికట్టాలని మండల సిపిఎం పార్టీ పక్షాన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరారు. గురువారం మండల కేంద్రంలో రైతులతో కలిసి రాస్తారోకో కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆరుగాలం శ్రమించిన పత్తి రైతుకు ఈ సంవత్సర కాలం సరిగ్గా సహకరించక ఎకరానా 8 క్వింటాళ్లు కూడా పత్తి వచ్చే పరిస్థితి లేని సందర్భంలో రైతులను గ్రామాల్లో లైసెన్సులు లేని పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 7500 ఏదైతే ఉందో మిల్లులో రైతులకు ఆ ధర అమలు కావడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, బిఎస్పి నాయకులు రాజలింగం, రైతులు చింతలింబాద్రి, సింగిరెడ్డి మోహన్, రాజనర్సు, బొజ్జ శ్రీను, ఎడపల్లి బాబు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ ప్రతినిధులకు ఎల్‌విపి డాక్టర్లు ఘనంగా సత్కారం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఎల్‌విపి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 50వేల కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేసి రికార్డు సాధించిన సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను ఎల్‌విపి కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వర్ రావు అభినందించారు. 50వేల కార్నియా శస్త్ర చికిత్సలు జరిపిన సందర్భంగా జరిగిన వేడుకలకు సదాశయ ఫౌండేషన్ కు ఆహ్వానం పంపారు. వారి పిలుపు మేరకు హైదరాబాద్ లోని ఎల్‌విపి కంటి ఆసుపత్రికి ఓదెల మండలంతో పాటు అబ్బిడిపల్లి ప్రతినిధులు హజరు కావడం జరిగింది. ఇట్టి కార్నియా మార్పిడి శస్త్ర చికిత్సలు 50వేలు జరగడానికి సహకారం అందించిన వివిధ ప్రాంతాల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు ఆహ్వానించగానే సుదూర ప్రాంతాల నుండి వచ్చి జయప్రదం చేసిన వారందరికి చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వర్ రావు, ఐ బ్యాంక్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సునీత, దాస్ నెట్ వర్క్ డైరెక్టర్ డాక్టర్ సుజాత అభినందనలు తెలిపారు. కాగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి, అబ్బిడిపల్లి మాజీ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్, కొండ్ర వేణు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండే



షన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, అబ్బిడిపల్లి మాజీ సర్పంచ్ ఒజ్జ కోమల శ్రీనివాస్ లను చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వర్ రావు ప్రశంస పత్రంతో సత్కరించి అభినందించారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత కార్యదర్శి పలకల శ్రీనివాస్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి అంత్యక్రియలు జరిగాయి. మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే కవ్వంపల్లి హైదరాబాద్ నుంచి నేరుగా గద్దపాక గ్రామానికి సతీసమేతంగా హజరై ప్రభాకర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొని కొంతదూరం ఎమ్మెల్యే పాడె మోశారు. ఈ అంతిమ యాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, శంకరపట్నం, మానకొండూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లందకుంట మండలాల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వాగౌడ్, నందగిరి రవీంద్ర చారి, మోరపల్లి రమణా రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మాకర్ రెడ్డి, ఒగ్గే దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ, ఓదెలు యాదవ్, ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలంలో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలం సనుగుల గ్రామంలో సనుగుల నుంచి (గంగిరెడ్డుల కాలనీ) మాకుల ఎల్లమ్మ వరకు రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. మూడపల్లి గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నిర్మించి హైస్కూల్ వరకు స్లాబ్, కల్వర్టు నిర్మాణానికి 80లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షానికి తడిసిన ధాన్యం

**చందుర్తి, ప్రభాతవార్త.**

గురువారం కురిసిన అకాల వర్షానికి చందుర్తి మండల కేంద్రంలో వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ఆరబెట్టగా అకాల వర్షానికి తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య ప్రభుత్వాన్ని కోరారు.



## కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం డయేరియా, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థినులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కొట్టె శ్రావణ్ కుమార్, హోమియో డాక్టర్ సంధ్య బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషిత తాగునీరు, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వల్ల డయేరియా సోకుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. దోమకాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వసతి గృహ పరిసర ప్రాంతాలు పర్యవేక్షించి పరిసర ప్రాంతంలో ఉన్న చెట్లపొదలను వెంటనే తీసివేయాలని సూచించారు. కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ మహేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, సూపర్‌వైజర్ అనిల్, సరోజిని దేవి, హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్ రెడ్డి, ఏఎన్ఎం శ్రీవాణి, ప్రసన్న, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**వేములవాడ, ప్రభాతవార్త.**



సిఎం సహాయ నిధి చెక్కులను వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి, హన్మాజీపేట గ్రామాల్లో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగికి పదోన్నతి

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బొడుసు మహేష్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఉత్తర్వులు లభించాయి. ఈ మేరకు ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి బొడుసు మహేందర్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్, పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ పురాం వంశీ, కూరగాయల శ్రీనివాస్‌లున్నారు.

## జోగాపూర్ గ్రామానికి క్రీడా ప్రాంగణం కేటాయించాలి

**- ఎమ్మెల్యేకు వినతి**

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి క్రికెట్ క్రీడా ప్రాంగణం కేటాయించాలని జోగాపూర్ గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు గురువారం వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జోగాపూర్ క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. జోగాపూర్ గ్రామంలో క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగం కుమార్, మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ ఉప సర్పంచ్ గంట మల్లేశం, నాయకులు అమరబండ శ్రవణ్, నాగం రాజమల్లయ్య, నాగం గణేష్, ముకుందం, మనోహర్, గాజుల మోహన్, గాజుల మహేష్, సంకోజీ అక్షయ్ గదరాశి రాజు, గొంటి ప్రశాంత్, వికాస్ తదితరులున్నారు.



# ఇసుక లారీలను అడ్డుకున్న గోపాల్‌పూర్ గ్రామస్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఇసుక లారీలతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గురువారం గ్రామస్థులు ఇసుక లారీలను అడ్డుకున్నారు. ఇసుక లారీలు గ్రామంలోనుండి వెలుతున్న సమయంలో దుమ్ము లేచి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇసుక కాంట్రాక్టర్లు దుమ్ము లేవకుండా గ్రామంలోని రోడ్లపైన నీళ్లు చలి ్లంచటం లేదని వారు ఆరోపించారు. గ్రామంలోని రోడ్లపై నుండి ఒకేసారి 20 లారీల వరకు వరుసగా వెలుతుండటంతో దుమ్ములేచి ఇబ్బందులకు గురవుతున్నామని ద్విచక్ర వాహన ద్వారులు రోడ్డుపైకి రావాలంటే జంకుతున్నారని వారు పేర్కొన్నారు. తాము కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని ఈవిషయంపైన తాము జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని తెలిపారు.



# విద్యుత్ సమస్యలు దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం

**-ఎన్‌పిడిసిఎల్ జిల్లా ఎస్ఈ సుదర్శన్**

రామగిరి-ప్రభాతవార్త



విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వస్తే తక్షణమే

పరిష్కారం చేయడం జరుగుతుందని ఎన్‌పిడిసిఎల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ అన్నారు. గురువారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో విద్యుత్ సమస్యలు ఆయన దృష్టికి రాగా తెలుసుకున్నారు. అలాగే పాత ఎల్టి లైన్ తరచుగా తెగిపోతుందని పలువురు ఎస్ఈ దృష్టికి తీసుకు వచ్చారు. దాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ ఉన్న పాత ఎల్టి లైన్ స్థానంలో కొత్త వైర్ వేయడం జరుగుతుందని సుదర్శన్ తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి సమస్యలను తమ సిబ్బందిచే వెంట వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి పొలం బాట కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పొలాలపై వైర్లు లూప్ ఉన్నచో తమ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ధ్యేయమని ఎస్ఈ అన్నారు. లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మరికొన్ని సబ్‌స్టేషన్లు వేయడం జరుగుతుందని అలాగే ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటి పెంచడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మి అర్హులైన వారందరికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట టెక్నికల్ డిఈ బి.రవి, సబ్‌ఇంజనీర్ సతీష్, లైన్‌మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియాలో వాల్మీకి జయంతి వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆద్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం నాడు జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కృషి ఉంటే బందిపోటు దొంగ కూడా సంస్కరించబడి మహర్షిగా మారుతారని అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ప్రతి సంవత్సరం అశ్వయుజ శుక్ల పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి జరుపుకుంటామన్నారు. మహర్షి వాల్మీకి మొదట్లో ఒక బందిపోటు దొంగ అని, తదుపరి నారద మహర్షి ద్వారా రామ మంత్రాన్ని ఉపదేశంగా పొంది మహర్షిగా మారాడని అన్నారు. సంస్కృతం భాషలో మూల రామాయణాన్ని 24000 శ్లోకాలు, ఏడు ఖండాలుగా రచించారన్నారు. వారి జీవితం నుండి మనిషి ఎలా పరివర్తన చెందాలో నేర్చుకోవాలన్నారు.

## పేద ప్రజల పెన్నిధిగా నిలిచిన ఓంకార్

*కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడిగా, అసెంబ్లీ టైగర్‌గా పేరు తెచ్చుకున్న మద్దికాయల ఓంకార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ఎంసి పిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఓంకార్ 16వ వర్ధంతి వేడుక లను కేసముద్రంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్ చిరంజీవి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పురపాలక సంఘం ఇంచార్జీ కమీషనర్‌గా నూతనంగా నియామకమైన చిరంజీవి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛ్చాన్ని అందజేశారు.

## ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని పోరుమల్ల గ్రామంలో ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన ప్రజలు సమస్యను వివరించారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పగా ఎమె ్మల్యే మొదటి విడతగా పోరుమల్ల నుండి అయోధ్య వరకు మాట ఇచ్చినట్టుగానే సీసీ రోడ్డుకు రూ. 2కోట్లు మంజూరీ చేయించిన ప్రభుత్వ విప్, ఎమె ్మల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు మదం వినోద్‌యాదవ్, మండల కార్యదర్శి పుప్పాల శ్రీధర్, మజిద్, తిరుపతిరెడ్డి, భూమారెడ్డి, ప్రణయ్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీను, రాజు, జలపతి, ప్రదీప్, సూర్యం, అంజన్న, జగత్, భూమన్న, సాయిలు, నరేష్, రైతులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం మంథని ఆర్డీవో కార్యాలంలో డిఏవో తూము రవిందర్ ఆధ్వర య్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్రను వివరించటంతో పాటు వాల్మీకి రచించిన రామయణం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది డిటి సురేష్, సునంద, సీనియర్ సహాయకులు నర్సిం హులు, సామ్దానితో పాటు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కి మాతృ వియోగం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన భూపాలపల్లి జిల్లా ఎస్.ఐ జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృతమ్మ (61) గరువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈమెకు భర్త, పెద్దకుమారుడు జంగిలి సురేష్, రెండో కుమారుడు జంగిలి శ్రీనివాస్ ఉన్నారు. అంతక్రియలు గ్రా మంలో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు జివిఆర్, కొమురయ్య, సత్తయ్య ,పీవీరావు, ప్రదీప్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఆద్వర్యంలో అవగాహన

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం నాగేపల్లిలోని జెడ్‌పిహెచ్‌ఎస్ మరియు ఎంపిపిఎస్ పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ రేనుకుంట్ల సతీష్ మాట్లాడుతూ పిల్లలకు బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి బయట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, ఫోక్స్ చట్టం, అనాధ పిల్లలు పలు విషయాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి ఆపద వచ్చిన 1098 కి ఫోన్ చేయాలని, మొబైల్స్‌కి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూల్ హెచ్ఎం హైమావతి, ఎంపిపిఎస్ హెచ్ఎం సుకుమార్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంపునకు కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లాలోని ఏవోలు, ఏఈవోలు, హార్టికల్చర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం 2300 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 251 ఎకరాలు మాత్రమే సాగుయినట్లు పేర్కొన్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యం చేరుకోవాలన్నారు. గ్రామాలకు వెళ్లి రైతులకు ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, సబ్సిడీపై అందించే డ్రిప్ పరికరాలు, వివరించాలన్నారు. పంట సాగు చేసిన రైతులకు నిర్వహణ ఖర్చులు వారి బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్‌లో సాగు చేసే అంతర పంటతో వచ్చే లాభాలను వివరించాలన్నారు. ప్రతి ఏఈఓ తప్పని సరిగా 25 ఎకరాలకు తగ్గకుండా రైతులను ఎంపిక చేసి వారిని రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం ప్రోగ్రాం రోజున పిలిచి ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలి. ప్రతివారం హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు దీనిపై సమావేశం నిర్వహించుకొని ఆ రిపోర్టును జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూప్‌లో జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలి. గ్రామాల్లో ఖాళీగా ఉన్న భూముల యజమానులను ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి, ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి గొప్ప కవి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాతవార్త:



మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్తగా పేరుగడించారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు.మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఒక కవిగా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్,డీఆర్డీఓ శ్రీధర్, అధికారులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 'ఆరోగ్య మహిళ'పై అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాతవార్త:



ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం రేకుర్తిలోని బస్తీ దవాఖానాను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్,చ మందుల గది, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం డీఎంహెచ్ఓ సుజాతను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బస్తీ దవాఖానాలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు రోగనిర్ధారణ పరీక్షల గురించి మహిళలకు వివరించాలన్నారు. కుక్క, పాము కాటు బాధితులకు సంబంధించిన మందులు అందువాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యంపై అవగాహన కల్పించేలా బస్తీ దవఖానాలో టీవీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యాధికారి మౌల్య ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

## ముస్త్యాలలో నిర్లక్ష్యపు వెలుగులు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.తక్షణమే విద్యుత్ పొదుపుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి.వారి నిర్లక్ష్యం కారణంగా విలువైన విద్యుత్ వృధా అవుతుంది.విద్యుత్ వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి స్పందన లేదు.మండలం లోని ముస్త్యాల గ్రామంలో గత వారం రోజుల నుండి వీధి దీపాలు వెలుగుతున్నాయి.ఈ విషయమై గ్రామపంచాయతీ సిబ్బందిని అడుగగా వీధిలైట్లు ఆన్ఆఫ్ చేయడానికి బ్రేకర్ ఫిటింగ్ చేయకపోవడంతో వారం రోజులనుండి వీధి లైట్లు వెలుగుతూనే ఉన్నాయని సమాదానం ఇచ్చారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ పొదుపునకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన మేకల వీరన్న

కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను కేసముద్రం మండ లానికి చెందిన పిసిసి ఓబిసి వర్కి ంగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఆయన స్థా నిక విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షుడు కోరారని తెలిపారు.

## పట్టభద్రుల గొంతుకనవుతా...

**-చింతకుంటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తిన పట్టభద్రుల గొంతుకనవుతానని కరీంనగర్,అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి మండలంలోని చింతకుంట సాంఘిక సంక్షేమ,ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నిరుద్యోగుల అండగా ఉంటామని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం గా కృషి చేస్తానని అన్నారు.

## వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరణ

పెగడపల్లి అక్టోబర్ 17, ప్రభాతవార్త :



మండల వ్యవసాయ అధికారిగా ఒరుగంటి శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇంచార్జ్ అధికారులే ఎవోగా పని చేయగా ప్రభుత్వం నూతనంగా నియమించిన వ్యవసాయ అధికారులలో శ్రీకాంత్‌ను పెగడపల్లి ఎవోగా నియమించింది.

## గంగారం మండలంలో ఘనంగా కొమురంభీం వర్ధంతి

గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం 84వ వర్ధంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో, కేంద్రాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోమట్లగూడెం గ్రామంలోని కాకోజి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షుడు ఈసం నాగేశ్వర్‌రావు, గ్రంథాలయ వర్కింగ్ ప్రసిడెంట్ దుర్గం ప్రభాకర్, కోదండరామ వైద్య కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ కొండారి సంతోష్, డైరెక్టర్లు గొగ్గల దిలీప్, విరగని పవన్‌కళ్యాణ్, జోగ శ్రావణ్, గొగ్గల సాయికుమార్, మేడ రామయశ్వంత్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మడగూడెం గ్రామంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో కొమురంభీం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఆదివాసీ జెండాను ఎగురవేసారు. కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, ఆదివాసీ విర్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్, ఉద్యోగుల సంఘం నాయకుడు ధనసరి రామ్మూర్తి, దొర, పటేల్ బీరబోయిన సమ్మయ్య, చందయ్య పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య

పెగడపల్లి అక్టోబర్ 17, ప్రభాతవార్త :




మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన పోచంపెల్లి మల్లయ్య (56) అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం తన ఇంట్లో కత్తితో గొంతులో పొడుచుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి లివర్, గుండె, కిడ్నీ సరిగా పని చేయకపోవటంతో చికిత్స తీసుకున్న నయం కాక పోవటంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ముస్త్యాలలో నిర్లక్ష్యపు వెలుగులు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.తక్షణమే విద్యుత్ పొదుపుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి.వారి నిర్లక్ష్యం కారణంగా విలువైన విద్యుత్ వృధా అవుతుంది.విద్యుత్ వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి స్పందన లేదు.మండలం లోని ముస్త్యాల గ్రామంలో గత వారం రోజుల నుండి వీధి దీపాలు వెలుగుతున్నాయి.ఈ విషయమై గ్రామపంచాయతీ సిబ్బందిని అడుగగా వీధిలైట్లు ఆన్ఆఫ్ చేయడానికి బ్రేకర్ ఫిటింగ్ చేయకపోవడంతో వారం రోజులనుండి వీధి లైట్లు వెలుగుతూనే ఉన్నాయని సమాదానం ఇచ్చారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ పొదుపునకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# ఆసుపత్రులలో అవసరమైన పరికరాల ప్రతిపాదనలు రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- జిల్లాలోని ఆసుపత్రులలో కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీ రాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పిహెచ్‌సిలు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌళిక వసతుల



ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న సామగ్రి, ఎక్కడ అవసరమైన వైద్య పరికరాలపై కూడా నివేదిక తయారు చేయాలని, క్రమపద్ధతిలో మంజూరు చేసి అవసరమైన పరికరాలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలి

**- గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**- టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఏసిపి మడత రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పని తీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. నేరాల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, వర్టికల్స్ విధానాన్ని అమలు చేయాలని, బ్లూకోల్ట్ విధులు, పెట్రోకార్ యొక్క విధులు, పిటిషన్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ పని తీరు రిసెప్షన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రైమ్ వెహికిల్స్, అబండెడ్ వెహికిల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెదాలలని అన్నారు. శాంతి భద్రతకలు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని, అదేవిధంగా పాత నేరగాళ్లపై నిఘా ఉంచాలని, డయల్ 100 ఫిర్యాదుల పట్ల వేగవంతంమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. గోదావరిఖని టూటౌన్ సిఐలు ఎన్.ప్రసాద్ రావు, లింగమూర్తి, ఎస్ఐలు వెంకట కృష్ణ, ఫరీద్, సోనియా పాల్గొన్నారు.



# పెండింగ్ భూసేకరణ వేగవంతం చేసేందుకు చర్యలు

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్మాణానికి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పెండింగ్ భూసేకరణ అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఎన్టీపీసీ సంస్థ అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో యాష్ పాండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాల సర్వేలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మారం మండలంలో నీటి పారుదల శాఖకు సంబంధించి చేపట్టాల్సిన పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిధులు త్వరగా వచ్చేలా ఫాలోఅప్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# చదువుతోపాటు కళలపై ఆసక్తి పెంచుకోవాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్**

**- కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్యార్థులు చదువులతోపాటు వివిధ సాహిత్య కళలపై ఆసక్తి పెంచుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ, ఎంఆర్‌సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు. కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలలో భాగంగా విద్యార్థులకు సంప్రదాయ నృత్యం, జానపద నృత్యం, చిత్రలేఖనం, వాయిద్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ కళలు సృజనాత్మకతను పెంచుతాయని, మనలో దాగి ఉన్న కళలను బహిర్గతం చేయడానికి ఇలాంటి వేదికలు ఉపయోగపడుతాయని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి మాట్లాడుతూ కళా ఉత్సవ పేరిట సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడి ఢిల్లీలో జాతీయ స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులున్నారు.



# కేసుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

**- బాధితులకు న్యాయం చేయాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

చందుర్తి, ప్రభాతవార్త.

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, బాధితులకు వెంటనే న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తు విషయంలో అధికారుల అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కు తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సిసి టివిల ఏర్పాటుకు దృష్టి సారించి, సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరుచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు చట్టాల మీద, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బం కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని అన్నారు. ఎస్పీ వెంట సిఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో మంథని పట్టణం అభివృద్ధి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే విదంగా మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ముందుకు వెలుతామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



తోపాటు రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సహాయ సహకారాలతో అనేక అబివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని దీనిలో భాగంగా మంథనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు రోడ్డు నిర్మాణాలను చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీపతి బానయ్య, మున్సిపల్ ఇంఛార్జీ కమీషనర్ మనోహర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలు శివతో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

- మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి జీవిత చరిత్రను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, ఇంఛార్జీ కమీషనర్ మనోహర్‌తో పాటు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.